
సీసీ రోడ్డును పరిశీలిస్తున్న నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, అధికారులు

సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తాం

● మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

బంజారాహిల్స్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12 ఎన్‌బీటీనగర్‌లో రూ.17 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బంజారాహిల్స్‌లో డ్రైనేజీ, మంచినీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్ నిర్మాణం చేపట్టిన తరువాత సీసీ రోడ్లు వేయనున్నట్టు చెప్పారు.


జలమండలి జనరల్ మేనేజర్ హరిప్రసాద్‌తో సమావేశమైన ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు

ఫిలింనగర్ బస్తీల్లో అభివృద్ధి పనులు

బంజారాహిల్స్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్ 18 బస్తీల్లో రెండు కోట్ల నిధులతో త్వరలో జలమండలి డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ పనులు చేపట్టనున్నట్టు జలమండలి జీఎం హరిశంకర్ తెలిపారు. ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు ఆధ్వర్యంలో వివిధ బస్తీల అధ్యక్షులు, జలమండలి అధికారులతో మంగళవారం సమావేశమయ్యారు. బస్తీలకు చెందిన నాయకులు పలు సమస్యలను జలమండలి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యపై ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. సానుకూలంగా స్పందించిన జీఎం హరిశంకర్ డ్రైనేజీ కోసం అధిక నిధులకు ప్రతిపాదనలు చేసినట్టు చెప్పారు. ఇందులో సుమారు రెండు కోట్ల నిధులతో పనులు త్వరలోనే మొదలవుతాయని తెలిపారు. ఎమ్మెల్యే దానంనాగేందర్ మరో రెండు కోట్లకు ప్రతిపాదనలు అందచేశారని వాటిని కూడా నిధులు మంజూరు కాగానే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కాటూరి రమేష్, ఆకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతలో రాజీపడొద్దు

● బ్లాక్ లిస్టులో పెడుతామని ఎండీ హెచ్చరిక

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ధ్వంసమైన మ్యాన్ హోళ్లను పునర్ నిర్మాణం చేయాలని, నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని ఎండీ అశోక్ రెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. పనుల విషయంలో తేడా వస్తే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడుతామని హెచ్చరించారు. మంగళవారం ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఏఎంఎస్ ఏజెన్సీ కాంట్రాక్టర్లతో ఎండీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశిత సమయంలో పనుల్ని పూర్తి చేయాలని, సకాలంలో పనులు చేపట్టడంతో పాటు నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని ఆదేశించారు. ప్రస్తుతం సీవరేజీ ఓవర్ ఫ్లో నివారణపై వాటర్ బోర్డు చేపడుతున్న 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌లోనూ భాగస్వామ్యం కావాలని, బోర్డు ప్రతిష్ఠ పెరిగేలా పనులు చేయాలని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లు చేసే పనుల మీద అధికారులు దృష్టి సారించాలని ఎండీ సూచించారు. ముఖ్యంగా క్వాలిటీ కంట్రోల్‌పై ఫోకస్ పెట్టాలని చెప్పారు. సరైన పనితీరు లేని కాంట్రాక్టర్లకు వచ్చే ఏడాది పనులు అప్పగించేలా ధ్రువపత్రం జారీ చేయకూడదని ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో డైరెక్టర్లు స్వామి, విజయరావు, సీజీఎంలు, జీఎంలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.


మారథాన్‌కు సంబంధించి పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

17న గ్రీన్ హార్ట్‌ఫుల్‌నెస్ మారథాన్

అమీర్‌పేట, అక్టోబర్ 8 (ఆంధ్రజ్యోతి): గ్రాన్యూల్స్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో 15 వేల మొక్కలు నాటి పెంచడమే లక్ష్యంగా 17న గ్రీన్ హార్ట్‌ఫుల్‌నెస్ మారథాన్‌కు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు మంగళవారం అమీర్‌పేటలోని హోటల్ మారీగోల్డ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిర్వాహకులు వివరాలను వెల్లడించారు. గ్రాన్యూల్స్ ఇండియా సంస్థ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి మాట్లాడుతూ మన తరంతో పాటు, భావితరానికి నాణ్యమైన జీవితాలను అందించడం కోసం ఆరోగ్యం, పచ్చదనం, పరిరక్షణ, లక్ష్యంగా గ్రీన్ హార్ట్‌ఫుల్‌నెస్ రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. దేశంలోని 20 రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో రన్ నిర్వహించనున్నామని చెప్పారు. నగరంలోని కన్హా శాంతివనంలో కూడా మారథాన్ జరుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే పరుగులో సుమారు లక్షమంది పాల్గొనే అవకాశం ఉందన్నారు. అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ మాట్లాడుతూ భూమిని సంరక్షించడం, నాణ్యమైన, స్వచ్ఛమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలన్నారు. క్రీడాకారులే కాకుండా ప్రతి ఒక్కరు మారథాన్‌లో భాగ స్వాములు కావాలన్నారు. ప్యారిస్ ఒలంపిక్స్ క్రీడాకారిణి జ్యోతిక శ్రీదండి, గ్రీన్ హార్ట్‌ఫుల్‌నెస్ ట్రస్టీ సంజయ్ సెహగల్ తదితరులు పాల్గొన్నారు. పరుగులో పాల్గొనేందుకు గ్రీన్‌హార్ట్ ఫుల్‌నెస్‌రన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి నమోదు చేసుకోవాలని సూచించారు.


రహ్మత్‌నగర్ డివిజన్ కమలానగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సర్వే చేస్తున్న యూసుఫ్‌గూడ జీహెచ్‌ఎంసీ సర్కిల్-19 డీఎంసీ జకియా సుల్తానా, ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటకృష్ణ తదితరులు. -యూసుఫ్‌గూడ, ఆంధ్రజ్యోతి

చైన్ స్నాచర్‌కు దేహశుద్ధి

యూసుఫ్‌గూడ, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఆఫీసులోకి వెళ్తున్న యువతి మెడలోని చైన్ లాక్కుని పారిపోతున్న వ్యక్తిని స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా పొన్నూరు ప్రాంతానికి చెందిన నాగసాయి లహరి ఎల్లారెడ్డిగూడ జయప్రకాష్‌నగర్‌లో లేడీస్ హాస్టల్‌లో ఉంటూ అమీర్‌పేట మెట్రో పిల్లర్ నం:1462 ఎదురుగా ఉన్న డీయస్ చాంబర్ మొదటి అంతస్తులోని సీఏ ఆఫీసులో ఉద్యోగం చేస్తుంది. మంగళవారం ఉదయం 10.30 గంటల సమయంలో ఆమె ఆఫీసులోకి వెళ్లబోతుండగా వెనుక నుంచి ఓ వ్యక్తి వచ్చి ఆమె మెడలోని బంగారు చైన్ లాక్కుని పారిపోతున్నాడు. ఆమె అరుస్తూ వెంటపడింది. గమనించిన స్థానికులు అగంతకుడ్ని పట్టుకుని దేహశుద్ధి చేసి చైన్‌ను ఆమెకి తిరిగి ఇచ్చి పోలీసులకు అప్పగించారు. అతను తమిళనాడ ధర్మపురికి చెందిన నితిన్‌గా తెలిపాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


రాజరాజేశ్వరిదేవిగా దర్శనమిచ్చిన జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి


సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు


లక్ష్మీదేవి అలంకరణలో అమీర్‌పేట సోనాబాయి అమ్మవారు


ఇందిరానగర్ పోచమ్మ ఆలయంలో చండీ హోమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డి, మోహన్‌యాదవ్ తదితరులు

భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు పూజలు

● రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిచ్చిన పెద్దమ్మ తల్లి ● ఆలయాలకు పోటెత్తిన భక్తులు ● చండీ హోమంలో పాల్గొన్న విజయారెడ్డి

బంజారాహిల్స్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): దసరా శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని రాజరాజేశ్వరి దేవిగా అలంకరణ చేశారు. అనంతరం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. శ్రీనగర్‌కాలనీ బ్రహరాంబ అమ్మవారికి, అమీర్‌పేట సోనాబాయి అమ్మవారికి లక్ష్మీదేవిగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఇందిరానగర్ పోచమ్మ దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా చండీహోమం నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోహన్‌యాదవ్ పాల్గొన్నారు.


ఎర్రగడ్డలోని శ్రీ విజయలక్ష్మి దేవాలయంలో విజయలక్ష్మి అలంకరణలో అమ్మవారు


కట్టమైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మహేశ్వరి, నాయకులు శ్రీహరి, సురేష్‌యాదవ్ తదితరులు

దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలు.

ఎర్రగడ్డ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎర్రగడ్డలోని విజయలక్ష్మి దేవాలయంలో మంగళవారం అమ్మవారిని విజయలక్ష్మిగా అలంకరించారు. ప్రతిరోజు అమ్మవారిని ఆదిలక్ష్మి, దాన్యలక్ష్మి, ధైర్యలక్ష్మి, సంతాన లక్ష్మి, గజలక్ష్మి, విజయలక్ష్మి, విద్యాలక్ష్మి, ధనలక్ష్మి తదితర అలంకరణలో విజయలక్ష్మి అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఎర్రగడ్డ గోకుల్ థియేటర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మురళీధర్ భక్త సమాజ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపంలో డీజే, దాండి యా ఆటలతో ఆడి పాడి సందడి చేశారు. ఎర్రగడ్డ జనప్రియ అపార్ట్‌మెంట్స్‌లోని దుర్గామాత మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు, అపార్ట్‌మెంట్ వాసులు పద్మ, అనూష, రాధిక, కీర్తన, కల్యాణి, సంధ్య సౌజన్య, సుమిత్ర పాల్గొన్నారు.

అమీర్‌పేటలో శరన్నవరాత్రి ఉత్సవాలు

అమీర్‌పేట, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం అమీర్‌పేట, సనత్‌నగర్ డివిజన్‌లలో పలు ఆలయాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయన వెంట మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, నిర్వాహకులు గౌతం, స్టీవెన్, శ్రీకాంత్, రమణ, రమేష్, ప్రసన్న, డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, గోపిలాల్ చౌహాన్, కట్ట బలరాం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


జనప్రియ మెట్రో పాలిష్ అపార్ట్‌మెంట్స్‌లోనీ దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న మహిళలు


అమీర్‌పేటలోని కనకదుర్గా దేవి ఆలయంలో మహాలక్ష్మి దేవిగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్


అమీర్‌పేట హనుమాన్ ఆలయంలో శ్రీ మహాలక్ష్మి దేవిగా డబ్బులతో అలంకృతురాలైన రాజరాజేశ్వరీ దేవి


ఎర్రగడ్డ బి శంకర్ లాల్ నగర్‌లోని దుర్గామాత మండపంలో పూజలు నిర్వహిస్తున్న నిర్వాహకులు.


మురళీధర్ భక్త సమాజ్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపం వద్ద దాండియా ఆడుతున్న మహిళలు


బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో సత్యనారాయణ నాదార్ బృందం భక్తి పాటలు ఆలపించారు

ప్రత్యామ్నాయ దారులపై వాహనదారులకు అవగాహన

● అడిషనల్ కమిషనర్ విశ్వప్రసాద్

బంజారాహిల్స్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రత్యామ్నాయ దారులపై వాహన చోదకుల్లో అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఉందని తద్వారా ప్రధాన రోడ్డుపై ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చని నగర అడిషనల్ కమిషనర్ (ట్రాఫిక్) విశ్వప్రసాద్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లో పెరిగిపోతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని మంగళవారం ఆయన పశ్చిమ మండలం ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, ఏసీపీ కట్టా హరిప్రసాద్‌తో కలిసి పలు రోడ్లను పరిశీలించారు. మాదాపూర్ నుంచి పెద్దమ్మ తల్లి దేవాలయం, జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 36కు వెళ్లేందుకు వాహన చోదకులు కెబుల్ బ్రిడ్జి ఎక్కి దిగుతున్నారని అలా కాకుండా మోగినీస్ బేకరీ నుంచి రోడ్డు నంబరు 39 వైపు వాహనాలు మళ్లిస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఈ మేరకు సూచనలు చేసేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మిగతా ప్రాంతాల్లో ఇలాంటి ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలని సూచించారు.

సాయంత్రం సమయాల్లో హైటెక్ సిటీ రద్దీ జూబ్లీహిల్స్ మీదుగా వెళుతుండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుందని దీని పర్యవసానం మిగతా రోడ్లపై చూపిస్తుందన్నారు. అంతే కాకుండా వీఐపీ మూవ్‌మెంట్ ఉన్న ప్రాంతం కాబట్టి ట్రాఫిక్ పోలీసులు అక్రమ పార్కింగ్‌లపై చర్యలు తీసుకోవడంతో అవకాశం ఉన్న చోట రోడ్డు వెడల్పు చేసే ప్రక్రియను పరిశీలించాలని పేర్కొన్నారు.


జూబ్లీహిల్స్‌లో పర్యటిస్తున్న నగర అడిషనల్ కమిషనర్ విశ్వప్రసాద్, ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, ఏసీపీ కట్టా హరిప్రసాద్

పని ఒత్తిడిని అధిగమిస్తేనే మానసిక ప్రశాంతత

● ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత

ఎర్రగడ్డ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): మన దైనందిన జీవితంలో ప్రతి విభాగంలోనూ పని ఒత్తిడి అధికంగానే ఉంటుందని, ఆ ఒత్తిడిని అధిగమించే విధంగా కృషి చేస్తే మానసిక వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత రాయిరాల అన్నారు. మంగళవారం మానసిక ఆస్పత్రిలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా మంగళవారం వర్క్ ప్లేస్ స్ట్రెస్ మేనేజ్మెంట్ పై పోలీసులకు, నర్సింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతేకాకుండా వారసత్వం వలన కుటుంబంలో ఒకరికి మానసిక అనారోగ్య లక్షణాలు ఉంటే మిగతా వారు కూడా మానసిక రుగ్మత బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. దైనందిన జీవితంలో అతిగా భయపడడం, ఆందోళన, అనుమానం కలిగీ ఉండటం, నిరాశ నిస్పృహతో జీవించడం, ఎక్కువగా చిరాకు, దురలవాట్లకు లోను కావడం లాంటి వాటికి దూరంగా ఉంటే మానసిక వ్యాధుల నుంచి తప్పించుకోవచ్చు అన్నారు. ఈ సందర్భంగా వెస్ట్ జోన్ ఏసీపీ వెంకటరమణ మాట్లాడుతూ మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రి చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ఈ వ్యాధిని ఆరంభ దశలో గుర్తిస్తే చికిత్స అందించడం ఎంతో సులువుతుందన్నారు. క్రమం తప్పకుండా మందులు వాడుతూ చికిత్స తీసుకోవడం వలన వ్యాధి లక్షణాలని సమర్థవంతంగా తగ్గించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి హెచ్ఓడీ డాక్టర్ సుధారాణి, ఇన్‌చార్జి ప్రొఫెసర్లు డాక్టర్ ఫణి కాంత్, డాక్టర్ వివాస్వాన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఉమేష్, డాక్టర్ రఘువీర్, ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ రమేష్, పోలీసు సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పోలీసులకు, నర్సింగ్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మానసిక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత రాయిరాల


కార్యక్రమంలో పాల్గొన్న కేఎల్‌హెచ్ ప్రతినిధులు, అతిథులు

ముగిసిన కేఎల్‌హెచ్ హైదరాబాద్ అవిన్య ఫెస్ట్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): కేఎల్‌హెచ్ హైదరాబాద్ అజీజ్‌నగర్ క్యాంపస్‌లో నిర్వహిస్తున్న వార్షిక టెక్నో-కల్చరల్ ఫెస్ట్ అవిన్య-2024 మంగళవారం ముగిసింది. విద్యార్థులు, ఆవిష్కర్తలు, కళాకారులను ఒకచోటకు చేర్చడంతో పాటు సాంకేతికత, సంస్కృతిని కలిపే రెండు రోజుల కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఐక్యూ, క్విజ్, డేటా ఆల్కెమీ, స్కావెంజర్ హంట్, చాట్టర్ బాట్ వంటి పోటీలతో మొదటి రోజు కార్యక్రమాలు నిర్వహిస్తే, రెండో రోజు నృత్యం, సంగీతం, డీజే నైట్‌తో సాంస్కృతిక కార్నివాల్‌గా క్యాంపస్‌ను మార్చారు. ఈ వేడుకలకు నటులు షఫీ, కిరణ్ అబ్బవరం, గౌతమ్ తదితరులు హాజరయ్యారు. బాచుపల్లి క్యాంపస్‌లో కొత్త విద్యా సంవత్సరాన్ని నోవస్ పేరిట ప్రారంభించామని. ఆ వేడుకలలో నటుడు నారా రోహిత్, అక్షర్ బృందంతో పాటు 'కమిటీ కుర్రోళ్లు' చిత్ర బృందం హాజరైందని కేఎల్ ప్రతినిధులు వెల్లడించారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, అజీజ్ నగర్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామకృష్ణ, బాచుపల్లి క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


మానసిక ఆరోగ్య వారోత్సవంలో మాట్లాడుతున్న డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ వెంకటి

విధి నిర్వహణలో వైద్యులు ఒత్తిడికి లోనుకావద్దు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): విధినిర్వహణలో వైద్యులు ఒత్తిడికి లోనుకావద్దని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎం అండ్ హెచ్‌వో) డాక్టర్ వెంకటి తెలిపారు. మానసికంగా ప్రశాంతంగా ఉంటూ విధులు నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలని ఆయన అన్నారు. మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా సికింద్రాబాద్‌లోని డీఎం అండ్ హెచ్‌వో కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటి మాట్లాడుతూ వైద్యులు ఆందోళన చెందకుండా లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయలన్నారు. ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు మానసిక ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్యులు నివేదిత, అశ్రిత రెడ్డి, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


సర్వభూపాల వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

శ్రీవారికి సర్వభూపాల వాహన సేవ

బంజారాహిల్స్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి సర్వభూపాల, గజ వాహన సేవలు నిర్వహించారు. ఈ నెల 9న శ్రీవారి కల్యాణ మహోత్సవానికి ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఎదుర్కోళ్ల కార్యక్రమంలో కనులపండువగా జరిగింది.


భరతనాట్యం చేసిన చిన్నారులతో ఆలయ ధర్మకర్త విశాల్ సుధాం, కాంగ్రెస్ నాయకులు సత్యం శ్రీరంగం

ఆకట్టుకున్న చిన్నారుల భరతనాట్యం

బేగంపేట, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రకాశ్‌నగర్‌లోని రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ భూలక్ష్మీ ఆలయంలో దసర నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం చిన్నారుల చేసిన భరతనాట్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. మహిషాసుర మర్ధిని నృత్యం రూపకం అందరిని కట్టి పడేసింది. చిన్నారులు చేసిన ఆధ్యాత్మిక నృత్యాలు అందరిని ఔరా అనిపించాయి. ఈ సందర్భంగా ప్రతిభ కనబరచిన చిన్నారులకు శ్రీ భూలక్ష్మి ఆలయ నిర్మాణ దాత విశాల్ సూధం బహుమతులు, షీల్డ్‌లను అందజేశారు. అంతకు ముందు ఆలయంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నేత సత్యం శ్రీరంగం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతిపత్రం అందజేస్తున్న టీపీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్

సికింద్రాబాద్‌లో అభివృద్ధి పనులు చేపట్టాలి


బౌద్ధనగర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టాలని టీపీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్ కోరారు. మంగళవారం హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి వినతిపత్రం అందజేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి పెండింగ్‌లో ఉన్న పనులను చేపట్టాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో నాయకులు అమర్‌నాథ్‌గౌడ్, అనిల్‌కుమార్ తదితరులున్నారు.

నేటి నుంచి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



విగ్రహ ప్రతిష్ఠకు సిద్ధంగా ఆలయం

తిరుమలగిరి, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): బొల్లారం డౌటన్ బజార్‌లోని హనుమాన్ ఆలయంలో ఈ నెల 9 (బుధవారం) నుంచి 11వ తేదీ శుక్రవారం వరకు శ్రీలలిత త్రిపురసుందరీదేవి ఉప ఆలయ విగ్రహప్రతిష్ఠ మహోత్సవము, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంగళవారం ఆలయ ఈవో మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం గణపతిపూజ పుణ్యాహవాచనము, సాయంత్రం గణపతి హోమము సౌందర్యలహరి భక్తి సంగీత కార్యక్రమము ఉంటుందని అన్నారు. గురువారం కళశస్థాపన, చండీ హోమం, పంచగవ్య అభిషేకము, జలాదివాసము ప్రత్యేక పూజలు జరగడంతో పాటు శ్రీమతి నిట్టల కిరణ్మయి ప్రవచనములు ఉంటాయని తెలిపారు. 11వ తేదీ శుక్రవారం ఉదయం 8గంటలకు విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, కళశాభిషేకం, అర్చన, మహామంగళ హారతి.. మధ్యాహ్నం ఒంటి గంటకు ఆశీర్వచణం, తీర్థప్రసాదాలు ఉంటాయని ఈఓ మహేందర్ రెడ్డి తెలిపారు.



భరతనాట్యం చేసిన చిన్నారులతో ఆలయధర్మకర్త విశాల్ సుధాం, కాంగ్రెస్ నాయకుడు సత్యం శ్రీరంగం

భూలక్ష్మి ఆలయంలో దసరా ఉత్సవాలు

- ఆకట్టుకున్న చిన్నారుల భరతనాట్యం

బేగంపేట, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రకాశ్‌నగర్‌లోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీభూలక్ష్మి ఆలయంలో దసర నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం, మహిషాసురమర్ధిని నృత్యం రూపకం ఆహూతులను ఆకట్టుకుంది. ఉత్తమ ప్రతిభ కనబరచిన చిన్నారులకు శ్రీభూలక్ష్మి ఆలయ నిర్మాణదాత విశాల్ సూధం బహుమతులు, షీల్డ్‌లను అందజేశారు. అంతకుముందు భూలక్ష్మి ఆలయంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నేత సత్యం శ్రీరంగం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



వేంకటేశ్వరస్వామి కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

కనుల పండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

బౌద్ధనగర్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ శ్రీనివాసనగర్‌లో శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభోవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలు అలకరించి, మేళతాళాలు, బాజాభజంత్రీలు, మంగళవాయిద్యాలు, వేదపండితుల మంతోచ్ఛారణల మధ్య పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణం జరిపించారు. సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి వారి కల్యాణానికి తిలకించారు. అనంతరం వేంకటేశ్వరస్వామి వారిని గరుడ వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రాజేష్‌కుమార్, ధర్మకర్తల మండలి చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, వైస్‌చైర్మన్ వేణుగోపాలరావు, ఆలయ కమిటీ ప్రతినిధులు బాలభాస్కర్, లక్ష్మీనారాయణ, అత్మారామసుబ్రహ్మణ్యం, శివశంకరన్, బీఆర్‌ఎస్ నాయకుడు కరాటేరాజు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతి



అడ్డగుట్ట, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి చెందాడు. గోపాలపురం పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ చిలకలగూడ చౌరస్తా వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడని స్థానికులు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి వెళ్లి మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వయస్సు 35 ఏళ్లు ఉండొచ్చని, ఆచూకీ తెలిసిన వారు 87126 61249 ఫోన్ నెంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

ఆర్పీ రోడ్డులో గుర్తుతెలియని మృతదేహం



రెజిమెంటల్‌బజార్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనది. వివరాల్లోకి వెళితే... ఈ నెల 5న సికింద్రాబాద్ ఆర్పీ రోడ్డులో ఓ వ్యక్తి అపస్మారకస్థితిలో పడి ఉన్నాడని స్థానికులు డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది అక్కడికి వచ్చి పరిశీలించగా అప్పటికే మృతిచెంది ఉన్నాడు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడు వయస్సు 45-50 ఏళ్లు ఉంటుందని యాచకుడిగా భావిస్తున్నటు పోలీసులు తెలిపారు.

నలుగురు బైక్ దొంగల అరెస్ట్

పరారీలో మరో ఇద్దరు

తిరుమలగిరి అక్టోబరు8 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వివిధ ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న నలుగురిని బొల్లారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై చంద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం లంగర్‌హౌజ్‌కు చెందిన షేక్ మోహిత్ అలి(21), మహ్మద్ అమిత్ షాహ్(18), మహ్మద్ షమి(22), మహ్మద్ సమీర్(20) స్నేహితులు. వారు పార్క్ చేసిన బైకులను దొంగతనం ఇతరుకలు అమ్మి వచ్చిన డబ్బుతో మద్యం తాగి జల్సాలు చేస్తున్నారు. మంగళవారం బొల్లారం రైతు బజార్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించారు. అదుపులోకి తీసుకుని విచారించగా తిరుమలగిరి, గోపాలపురం, నార్సింగి, బోరబండ, లంగర్‌హౌజ్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు వెల్లడించారు. నిందితులను అరెస్ చేసి రిమాండ్‌కు తరలించారు. రిజ్వాన్, రహీం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



కట్టమైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు



కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు



ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేస్తున్న ఆలయ చైర్మన్ పరికిబండి కళాప్రకాశ్ తదితరులు

భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు పూజలు

- బేగంపేట కట్టమైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే మాధవరం పూజలు
- మహాలక్ష్మీదేవిగా, మంగళగౌరీదేవిగా దర్శనిమిచ్చిన అమ్మవారు



శ్రీమహాలక్ష్మీదేవీ అలంకరణలో కనకదుర్గ అమ్మవారు



బీదలబస్తీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ధాన్యలక్ష్మి అలంకరణలో అమ్మవారు



రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మహాలక్ష్మి అలంకరణలో...



అమీర్‌పేట హనుమాన్ ఆలయంలో మహాలక్ష్మీదేవిగా రాజరాజేశ్వరి అమ్మవారు

బౌద్ధనగర్/బేగంపేట/మారేడుపల్లి/సికింద్రాబాద్/తిరుమలగిరి, అక్టోబరు8(ఆంధ్రజ్యోతి): దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలలో ఆలయాలు, మండపాల వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు పూజలు చేస్తున్నారు. భాగంగా భక్తిశ్రద్ధలతో జరుపుకొంటున్నారు. సనత్‌నగర్, సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాలలోని ఆలయాలు, దుర్గామాత మండపాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. బౌద్ధనగర్ డివిజన్‌లోని కనకదుర్గా ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనిమిచ్చారు. ఆలయచైర్మన్ కొట్ట ధరణీధర్ మహాలక్ష్మీదేవీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానార్చకులు శ్రీనివాసపంతులు, సాయిపంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. సీతాఫల్‌మండి మేడిబావిలోని పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయంలో మంగళగౌరీదేవిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు. ఆలయచైర్మన్ పరికిబండి కళాప్రకాశ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాచమల్ల సంగీత్, కొండల్ వేంకటేశ్వరరావు, పొట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు. బీదలబస్తీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శ్రీధాన్యలక్ష్మీ అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు నందారం తారాం, శేషగిరిరావు, మల్లేష్, గోవిందా, చందన, వందన, విజయకుమారి పాల్గొన్నారు.

- బేగంపేట డివిజన్‌లోని కట్టమైసమ్మ ఆలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ టి. మహేశ్వరి, నాయకులు టి. శ్రీహరి, సురేష్‌యాదవ్, ఆలయ ఫౌండర్ చెక్కల సుభాష్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. పికెట్‌లోని శ్రీభూలక్ష్మమ్మ దేవాలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. నిర్వాహకులు జెట్టి ఉమేశ్వరరావు తదితరులు పూజలు చేశారు. న్యూబోయినపల్లిలోని విద్యాగణపతి ఆలయంలో బీఆర్‌ఎస్ యువజన నాయకుడు ఆర్. టింకుగౌడ్ ఆధ్వర్యంలో దుర్గామాత మండపం ఏర్పాటు చేశారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాశ్ బాంటియా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- మహేంద్రహిల్స్ త్రిమూర్తి కాలనీ ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ శ్రీతమాల్‌కుంట కట్టమైసమ్మ దేవాలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారు శ్రీమహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అధ్యక్షుడు మురళీధర్, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, జాయింట్ సెక్రటరీ జనార్దన్, మహిళా కమిటీ సభ్యులు మహేశ్వరి, భానుశ్రీ, శివాజి, ఈశ్వర్ తదితరులు పూజలు చేశారు. తుకారాంగేట్ రియో పాయింట్ హోటల్ వెనుక దుర్గాయాత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద అమ్మవారికి మహిళలు సామూహిక కుంకమార్చన చేశారు.



తమాల్‌కుంట కట్టమైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



న్యూబోయినపల్లిలోని దుర్గామాత మండపం వద్ద అమ్మవారికి పూజలు చేస్తున్న జంపన ప్రతాప్



వైష్ణవీదేవి ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ నరసింహ యాదవ్

అమీర్‌పేటలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

- పలు ఆలయాలను దర్శించుకుని పూజలు చేసిన ఎమ్మెల్యే తలసాని

అమీర్‌పేట/పద్మారావునగర్, అక్టోబర్ 8 (ఆంధ్రజ్యోతి): దేవీనవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం అమీర్‌పేట, సనత్‌నగర్, బన్సీలాల్‌పేట డివిజన్‌లలో పలు ఆలయాలను దర్శించుకున్నారు. అమీర్‌పేట డివిజన్‌లోని బి టైప్ క్వార్టర్స్‌లో స్థానికులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఎమ్మెలను సన్మానించారు. తలసాని వెంట మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, నిర్వాహకులు గౌతం, స్టీవెన్, శ్రీకాంత్, రమణ, రమేష్, ప్రసన్న, డివిజన్ అధ్యక్షకులు హన్మంతరావు. అశోక్‌యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, గోపీలాల్ చౌహాన్, కట్ట బలరాం, లక్ష్మి తదితరులున్నారు. 60 ఫీట్ రోడ్‌లో మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫలహారం బండిని ఎమ్మెల్యే ప్రారంభించి పూజలు నిర్వహించారు. అనంతరం సుభాష్‌నగర్‌లో, ఎస్‌ఆర్టీలోని భగత్‌సింగ్ గ్రౌండ్‌లో ఆర్‌సీ పటేల్, తులసీనగర్‌లోని శ్రీకనకదుర్గా దేవాలయం, సుందర్‌నగర్‌లోని నల్ల పోచమ్మ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్‌రెడ్డి, నాయకులు కర్ణాకర్ రెడ్డి, పియూష్ గుప్తా, రాజేష్, పుట్టల శేఖర్ పాల్గొన్నారు.

- బన్సీలాల్‌పేట్ డివిజన్ జబ్బార్ కాంప్లెక్స్ వద్ద యువశక్తి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం, బండమైసమ్మనగర్‌లో ఏర్పాటుచేసిన అమ్మవారిని, ఐడీహెచ్ కాలనీలోని ఏర్పాటుచేసిన దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అమ్ముగూడలోని లక్ష్మి ఉప్పలమ్మ దేవాలయంలో నిర్వహించిన చండీ హోమంలో పాల్గొన్నారు. కార్పొరేటర్ కుర్మ హేమలత,నిర్వాహకులు శ్రీనివాస్, విజయ్, శివానంద్, సురేశ్, మధు, రోహిత్, రాకేశ్, కృష్ణ, రాజేందర్, ప్రేమ్‌కుమార్, కుమార్‌యాదవ్, రంజిత్ పాల్గొన్నారు.

బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో మంగళగౌరీదేవిగా దుర్గామాత భక్తులకు దర్శనమిచ్చారు. ఎన్. సత్యనారాయణ నాడార్ బృందం భక్తి పాటల కార్యక్రమం నిర్వహించారు.



అమీర్‌పేటలోని కనకదుర్గాదేవి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్

విధి నిర్వహణలో వైద్యులు ఒత్తిడికి లోనుకావద్దు: డీఎంఅండ్‌హెచ్‌వో

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): విధినిర్వహణలో వైద్యులు ఒత్తిడికి లోనుకావద్దని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎం అండ్ హెచ్‌వో) డాక్టర్ వెంకటి తెలిపారు. మానసికంగా ప్రశాంతంగా ఉంటూ విధులు నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలని ఆయన అన్నారు. మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా సికింద్రాబాద్‌లోని డీఎం అండ్ హెచ్‌వో కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటి మాట్లాడుతూ వైద్యులు ఆందోళన చెందకుండా లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయలన్నారు. ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు మానసిక ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్యులు నివేదిత, అశ్రితరెడ్డి, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ వెంకటి

15 వేల మొక్కలు నాటి పెంచడమే లక్ష్యం

- నవంబర్ 17న గ్రీన్ హార్ట్‌ఫుల్‌నెస్ మారథాన్
- పోస్టర్‌ను ఆవిష్కరించిన నిర్వాహకులు



మారథాన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

అమీర్‌పేట, అక్టోబర్ 8(ఆంధ్రజ్యోతి): గ్రాన్యూల్స్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో 15 వేల మొక్కలు నాటి పెంచడమే లక్ష్యంగా నవంబర్ 17న గ్రీన్ హార్ట్‌ఫులెనెస్ మారథాన్‌కు ఏర్పాట్లు చేశారు. అమీర్‌పేటలోని మారీగోల్డ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను నిర్వాహకులు మంగళవారం ఆవిష్కరించారు.

అనంతరం గ్రాన్యూల్స్ ఇండియా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి మాట్లాడుతూ మనతరంతోపాటు, భావితరానికి మెరుగైన వాతావరణం అందించడానికి 'ఆరోగ్యం, పచ్చదనం, పరిరక్షణ, లక్ష్యంగా' గ్రీన్ హార్ట్‌ఫులెనెస్ రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. దేశంలోని 20 రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో ఈ రన్ నిర్వహించనున్నామని చెప్పారు. నగరంలోని కన్హా శాంతివనంలో మారథాన్ జరుగుతుందన్నారు. అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ మాట్లాడుతూ భూమిని సంరక్షించడం, నాణ్యమైన, స్వచ్ఛమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలన్నారు. క్రీడాకారులే కాకుండా ప్రతి ఒక్కరూ మారథాన్‌లో భాగస్వాములు కావాలన్నారు. ప్యారీస్ ఒలంపిక్స్ క్రీడాకారిణి జ్యోతిక శ్రీదండి, గ్రీన్ హార్ట్‌ఫుల్‌నెస్ ట్రస్టీ సంజయ్ సెహగల్ తదితరులు పాల్గొన్నారు. మారథాన్‌లో పాల్గొనేందుకు గ్రీన్‌హార్ట్ ఫుల్‌నెస్‌రన్ వెబ్‌సైట్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

రైల్వే ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయాలి

- దక్షిణ మధ్య రైల్వే జీఎంతో ఎంపీ గడ్డం వంశీ, ఎమ్మెల్యే వివేక్‌వెంకట్‌స్వామి భేటీ

హైదరాబాద్, అక్టోబర్ 8(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టు పనులను త్వరితంగా పూర్తి చేయాలని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి కోరారు. ఈ మేరకు మంగళవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌తో వారు సమావేశయ్యారు. మంచిర్యాల్, ఆదిలాబాద్, తరదిత ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రతిపాదించిన్ర పాజెక్టు పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రైలు ట్రాక్ అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు.

తెలంగాణ ఉద్యమకారుడు మహ్మద్ గౌస్ మృతి

అడ్డగుట్ట, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారుడు మహ్మద్ గౌస్ కన్నుముశారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న గౌస్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అతడిని సమీపంలోని ఆస్పత్రికి ఆటోలో తరలించగా పరిశీలించిన వైద్యులు మృతిచెందినట్టు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అడ్డగుట్ట డివిజన్‌లో కీలక వ్యక్తిగా పేరు తెచ్చుకున్నాడు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుకు అత్యంత సన్నిహితంగా ఉండేవాడు. గౌస్ మరణ వార్త తెలుసుకున్న అడ్డగుట్ట డివిజన్ బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు గౌస్ ఇంటికి చేరుకున్నారు.

నాణ్యతలో రాజీ పడొద్దు

- బ్లాక్ లిస్టులో పెడతామని ఎండీ హెచ్చరిక

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ధ్వంసమైన మ్యాన్‌హోళ్లను పునర్నిర్మాణం చేయాలని, నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని ఎండీ అశోక్ రెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. పనుల విషయంలో తేడా వస్తే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడతామని ఆయన హెచ్చరించారు. మంగళవారం ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఏఎంఎస్ ఏజెన్సీ కాంట్రాక్టర్లతో ఎండీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశిత సమయంలో పనులను పూర్తి చేయాలన్నారు. సకాలంలో పనులు చేపట్టడంతోపాటు నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని ఆదేశించారు. ప్రస్తుతం సివరేజీ ఓవర్ ఫ్లో నివారణపై వాటర్ బోర్డు చేపడుతున్న 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌లోనూ భాగస్వామ్యం కావాలని, బోర్డు ప్రతిష్ఠ పెరిగేలా పనులు చేయాలని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లు చేసే పనుల మీద అధికారులు దృష్టి సారించాలని ఎండీ సూచించారు. ముఖ్యంగా క్వాలిటీ కంట్రోల్‌పై ఫోకస్ పెట్టాలని చెప్పారు. సరైన పనితీరు లేని కాంట్రాక్టర్లకు వచ్చే ఏడాది పనులు అప్పగించేలా ధ్రువపత్రం జారీ చేయకూడదని ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో డైరెక్టర్లు స్వామి, విజయరావు, సీజీఎంలు, జీఎంలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ ఆడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యారెడ్డి

బౌద్ధనగర్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సీతాఫల్‌మండి బీదలబస్తీ గ్రౌండ్‌లో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి సతీమణి కావ్యారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మను ఆడారు. నియోజకవర్గంలోని అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లలోని మహిళలు పాల్గొని 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడి పాడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



బౌద్ధనగర్ డివిజన్‌లోని కనకదుర్గా ఆలయం వద్ద డాండియా ఆడుతున్న మహిళలు

కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ మహకాళీ సికింద్రాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణ, కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి, కనకట్ల హరి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవిప్రసాద్ గౌడ్, కార్యదర్శి మద్దెర్ల శ్యాంసుందర్, సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు, ఓబీసీ రాష్ట్ర కోశాధికారి అకారం రమేష్, ప్రభు గుప్తా, వీరన్న, బీజేపీ నాయకురాలు మేకల కీర్తి, శారదా మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. బౌద్ధనగర్ కనకదుర్గ ఆలయం వద్ద మంగళవారం రాత్రి మహిళలు డాండియా ఆడి సందడి చేశారు.

స్థలం ఖాళీ చేయాలి.. కోర్టు తీర్పు వచ్చే వరకు చేయం

మహబూబ్ కాలేజీ కమిటీ, అగ్రిమెంట్‌దారుల మధ్య వాగ్వాదం

రెజిమెంటల్‌బజార్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): స్థలం ఖాళీ చేయాలని కమిటీ సభ్యులు, కోర్టు తీర్పు వచ్చే వరకు ఎట్టిపరిస్థితులో ఖాళీ చేసేది లేదని అగ్రిమెంట్ దారుడు భీష్మించుకుని కుర్చున్నారు. దాంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. వివరాల్లోకి వెళితే.. సికింద్రాబాద్ పాట్నీ సెంటర్‌లో ఉన్న మహబూబ్ కాలేజీకి చెందిన 5.5 ఎకరాల స్థలాన్ని సికింద్రాబాద్ బిజినెస్ స్కూల్‌కు లీజుకు ఇచ్చారు. అది సక్రమంగా నడవకపోడంతో మహబూబ్ కాలేజీ కమిటీ, సికింద్రాబాద్ బిజినెస్ స్కూల్ యాజమాన్యం 2015లో వెంకటనారాయణ ఎడ్యుకేషనల్ (ఎస్వీ) సొసైటీకి రిజిస్టర్ అగ్రిమెంట్ చేయగా ఎస్వీఐటీ ఇంజనీరింగ్ కాలేజ్ నడుపుతున్నారు. ఇందుకు ప్రతి యేడాది రూ. 45 లక్షలు మెయింటనెన్స్ చార్జి మహబూబ్ కాలేజీ చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. అప్పటి నుంచి అలాగే కొనసాగుతుంది. అయితే ఈ నెల 6వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు ఖాళీ చేయాలని, ఈ నెల 3వ తేదీన మహబూబ్ కాలేజ్ కమిటీ.. వెంకటనారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్‌కు నోటీసులు పోస్టులో పంపారు. ఆ నోటీస్ ఈ నెల 5వ తేదీన వారికి అందింది. ఉన్న ఫలంగా ఖాళీ చేయమంటే ఇప్పుడు ఎలా చేస్తామని అగ్రిమెంట్‌దారులు వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయంపై ఇరువర్గాల మధ్య మంగళవారం కాలేజీ ఆవరణలో వాగ్వాదానికి దిగాయి.

వెంకటనారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ లైసెన్స్ గడువు ముగిసింది. మహబూబ్ కాలేజ్‌కు చెందిన స్థలాన్ని,భవనాలను ఖాళీ చేయాలి.

- పీఎల్ శ్రీనివాస్, మహబూబ్ కాలేజీ ప్రెసిడెంట్

వెంకటనారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ మహబూబ్ కాలేజీతో రిజిస్టర్ అగ్రిమెంట్ చేసుకుంది. కోర్టులో సెటిల్‌మెంట్ అయ్యేదాకా మేము ఖాళీ చేయం. కోర్టు చెప్పినట్టు నడుచుకుంటాం.

- డాక్టర్ కేవీకే రావు, ఎస్వీఐటీ కాలేజీ సొసైటీ చైర్మన్